## మండల పరిషత్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన...



నిజామాబాద్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) :

నిజామాబాద్ జిల్లాలోని పోతంగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ...మేజర్ గ్రామ పంచాయతీలో ఉన్న పోతంగల్ గ్రామంలో తాగునీరు సరిగ్గా అందడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తాగునీటి సమస్యను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బాజిరెడ్డి కాలనీ, వడ్డెర కాలనీ, ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా కులాయిలలో మంచినీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి నీటి సరఫరా లేకపోవడంతో అధికారులకు సమాచారం తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైపు ఎండలు విపరీతంగా పెరుగుతూ ఉండడంతో తాగునీటి కోసం ఎన్నో అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో కాలనీవాసులు నిరసన తెలిపారు.

## న్యాయ సహాయం కోసం మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి...

### సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్...




సుల్తానాబాద్(ఆకాంక్ష న్యూస్) :

న్యాయ సహాయం కోసం మండల సేవాధికార సంస్థను సంప్రదించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. అలాగే ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మండల న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందని పిలుపునిచ్చారు. అనంతరం మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులను శాలువాలతో దుర్గం గణేష్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ ఆంజనేయులు, మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లో కథలకు సభ్యులు ఆంజనేయులు. సంతోష్. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, న్యాయవాదులు రవీందర్. సత్యనారాయణ. రమేష్. రాజేంద్రప్రసాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు...

### ఒకరు మృతి 20 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు....

ఆదిలాబాద్ జిల్లా(ఆకాంక్షన్యూస్) :

ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా 20 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కోకోస్ మున్నూరు సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రహదారిపై వెళు న్న సమయంలో రోడ్డుకు అడ్డంగా ఒక్కసారిగా పశువులు అడ్డం రావడంతో వాటిని తప్పించబోయి ఆటోను ఢీ కొట్టి అనంతరం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు గాయపడ్డ వారిని స్థానికంగా ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతున్న వారిలో పలువురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

● ఇళ్ల స్థలాలతో పాటు ప్రభుత్వ పథకాలను అందించడానికి కృషి చేస్తా...

● మంథని ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు...







మంథని(ఆకాంక్ష న్యూస్) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలతోపాటు ప్రభుత్వ పథకాలను అందేలా సహాయ సహకారాలు అందిస్తానని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మొదటగా కార్మికులకు కర్షలకు అందరికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పడడం చాలా సంతోషకరమని సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మంథని ప్రాంతానికి మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకరావాలని మంత్రి కోరారు.డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను మంచి ఆలోచన దృక్పధంతో ముందుకు తీసుకెళ్లి మంచి కార్యక్రమాలు కూడా చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్యనికి నాలుగో స్తంభం మీడియా అని అన్నారు.ఆనాడు మంత్రి గా ఉన్న సమయంలో అప్పుడు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాత్రికేయులకు వారి సంక్షేమం కొరకు ఇండ్ల స్థలాలను కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో పాత్రికేయ రంగం లోకి కొత్తగా పాత్రికేయులు రావడం జరిగిందని .వారి సంక్షేమం కొరకు ఆలోచన చేయాల్సిన బాధ్యత తనపై ఉందని వారి సంక్షేమానికి కూడా తప్పకుండా కృషి చేస్తానన్నారు. మీడియా ప్రపంచ వ్యాప్తంగా అతి శక్తి వంతమైందని ప్రజల సమస్యలను ప్రభుత్వనికి పాలకుల దృష్టికి తీసుక రావాలన్నారు. పత్రికలు ఏ యొక్క పార్టీకి అనుబంధంగా ఉండకుండా నిష్పాక్ష పాతంగా వార్తలు రాయాలని కోరారు.పాత్రికేయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని అన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. నియోజకవర్గంలోని ఎంతో మంది జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలను అందించి ప్రభుత్వం నుండి తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జబ్బర్ ఖాన్, సహాయ కార్యదర్శి లు మధుర బోయిన కిషన్ యాదవ్,మాటేటి కుమార్ కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్,సలహాదరు నాగేల్లి రాజబాబు, మండల కన్వీనర్ సిలివెరీ మహేందర్, ఆర్గనైజింగ్ సేకరేట్రి తాటి వాసు గౌడ్, కమిటీ సభ్యులు గువ్వల రమేష్, ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడగొని వెంకటేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపికలో తనకు అన్యాయం జరిగిందని ఆత్మహత్యయత్నం...

మంచిర్యాల జిల్లా (ఆకాంక్ష న్యూస్) :

లబ్దిదారుల ఎంపికలో తనకు అన్యాయం జరిగిందని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా వ్యవహరించి జాబితా నుంచి తన పేరు తొలగించారని మనస్తాపంతో ఓ వ్యక్తి పురుగుల మందు ఆత్మహత్య యత్నానానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు కుమ్మరి రవీందర్ ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే నీరుపేద కుటుంబానికి చెందిన తనకు ఇండ్లు రాకుండా కొంత మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఇండ్ల జాబితాలో తన పేరు లేదని రవీందర్ పురుగుల మందు తాగాడు.గమనించిన స్థానికులు వెంటనే వైద్యం కోసం అతడిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిరుపేదైన తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించక , కేవలం కాంగ్రెస్ నాయకులకే ఇల్లు కేటాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

## సొంత నిర్ణయాలతో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేస్తున్నారు..

### సొంత పార్టీ నాయకులపైనే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం...



నల్గొండ జిల్లా(ఆకాంక్ష న్యూస్) : ఎక్కడైనా అధికార పార్టీ నాయకుల వైఖరిపై ప్రతిపక్షాలు, ఇతర పార్టీలకు చెందిన నాయకులు విమర్శిస్తుంటారు. కానీ ఇక్కడ విచిత్రం ఏమిటంటే సొంత పార్టీ నాయకులపైనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించిన సంఘటన నల్గొండ జిల్లా అర్వపల్లి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజల మధ్యలో కూర్చొని ఎంపిక చేయకుండా కొంతమంది నాయకులు సొంత నిర్ణయాలతో తమ ఇంట్లో కూర్చుని ఎంపిక చేస్తున్నారని అర్వపల్లి ఎంపీడీవో గోపికి తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కేశాని రాహుల్ వినతి పత్రాన్ని అందజేశారు. బొంపల్లి లో పేదలు వితంతువులకు కాకుండా సొంత పార్టీ నేతలను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేస్తున్నారని విమర్శించారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి...



ఖమ్మం జిల్లా(ఆకాంక్ష న్యూస్) : ఇంట్లో విద్యుత్ షాక్ కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఖమ్మం జిల్లా మధిర మండలం రొంపిమళ్ల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పోలీసులు తెలిపిన కథనం మేరకు.. గ్రామానికి చెందిన శీలం మల్లికార్జున్ రెడ్డి ఇంట్లో విద్యుత్ బోర్డుకు కూలర్ ప్లగ్ పెడుతున్న సమయంలో ఒక్కసారిగా కరెంట్ షాక్ రావడంతో మృతి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ఘాతంతో తల్లి కొడుకు మృతి...



నాగర్ కర్నూల్ జిల్లా(ఆకాంక్ష న్యూస్) : విద్యుత్ ఘాతంతో తల్లి కొడుకుల మృతి చెందిన సంఘటన నాగ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... తుమ్మల సాగర్ గ్రామానికి చెందిన జయమ్మ పిండి గిర్ని నడిపిస్తుంది. ఈ క్రమంలోనే పిండి గిర్ని ఆన్ చేయడానికి వెళ్ళిన క్రమంలో కుమారుడు శ్రీకాంత్ విద్యుత్ షాక్ కు గురికావడంతో ఇది గమనించిన తల్లి జయమ్మ కుమారుడిని కాపాడేందుకు ప్రయత్నించి తల్లి కూడా విద్యుత్ షాక్ కు గురైంది. అయితే తల్లి, తమ్ముడు విద్యుత్ ఘాతానికి గురైన విషయాన్ని గమనించి కుమార్తె ఇంట్లో ఉన్న విద్యుత్ మీటర్ ఆఫ్ చేసింది. అప్పటికే తల్లి మృతి చెందగా తమ్ముడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండడంతో వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషాదకర ఘటన గ్రామంలో పలువురిని కలచివేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం ఒకరి మృతి...

మహబూబాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఎదురుగా వస్తున్న ట్రాక్టర్లు ఢీకొట్టడంతో ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... సీరోలు మండలం కాంపల్లి గ్రామానికి చెందిన తలసాని విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాదు నుండి తన స్వగ్రామానికి బయలు దేరాడు. ఈ క్రమంలోనే నెల్లికుదురు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు.

# వినాయక తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం




అడ్డతీగల మే 1:ప్రతినిధి అడపా లోవరాజు అల్లూ్లరి సీతారామ రాజు జిల్లా రంపచోడ వరం నియోజకవర్గం అడ్డతీగల మండల కేంద్రంలో వినాయక తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, మిడ్ డే మీలవర్కర్స్వర్కర్లు ,ఎలక్ట్రికల్ వర్కర్స్, హోల్ టెక్ వర్కర్స్, పెయింటింగ్ వర్కర్స్, కార్పెంటర్స్, సెంట్రింగ్ వర్కర్స్, అన్ని రంగాల నుండి కార్మికు లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కోలాటం డప్పు మేళాలతో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పులిహోర, మజ్జిగ పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంపచోడవరం డివిజననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చీకట్ల శామ్యూల్, సిఐటియు మండల అధ్యక్షుడు సురేష్, సిఐటియు డివిజన్ నాయకురాలు బి నిర్మల ,చాగంటి ఆదినారాయణ ,నక్క పెంటా రావు, నెంబర్ అప్పారావు. తలారి శ్రీను. ఇంజురపు లోవరాజు. ఇంజురపు దుర్గ. కుంజం చిన్నారావ్. లింగం పెద్ద కాపు, చింతాజీ అబ్బులు, కాసులమ్మ శ్రీను,మొదలకు వారు పాల్గొన్నారు.

# మేడే వేడుకలకు శతాబ్దాల ఘన చరిత్ర ఉంది -యు. టి. ఎఫ్



కూనవరం కూనవరం ( తేది.మే 1 ) అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండల కేంద్రంలోని మండల విద్యావనరులు కేంద్రం ఆవరణం లోనీ మైయిన్ రొడ్డు సెంటర్ లో ప్రపంచం కార్మికులు దినోత్సవం సందర్భంగా మేడే వేడుకలను యు. టి. ఎఫ్. కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ మేడే వేడుకలను ఉద్దేశించి మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శు లు అనిగె. నాగేశ్వరావు, పి. కన్నారావు మాట్లాడుతూ మేడే వేడుకలకు శతాబ్ధాల ఘన చరిత్ర ఉందని, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాట రూపంలో పురుడుపోసుకున్న మేడే వేడుకలు నేడు అన్ని చోట్ల అమరవీరులను స్మరించుకుంటూ, భవిష్యత్ ప్రజా పోరాటాలకు రూపకల్పన చేయలన్నారు.శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులరా ఏకంకండి అనే నినాదం తో చికాగో నగరం లో మొదలైన 8 గంటల పనిదినం పోరాటం నేడు ప్రపంచం వ్యాప్తంగా పాకిందని, మనదేశం లో సుమారు 102 సంవత్సరాల క్రితం ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వేడుకలు ప్రారంభించినప్పటి నుండి ఒక పండుగ వేడుకలాగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల యు. టి. ఎఫ్. కోశాధికారి యం. రాంబాబు, కార్యదర్శులు సీత, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

## మందమర్రి ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో



మందమర్రి,మే 1: 139 వ కార్మికుల దినోత్సవ వేడుకలు మే డే వేడుకలు మందమర్రి ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఐ న్ టి యు సి సెక్రటరీ జనరల్ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ ఆదేశానుసారం మందమర్రి పాత బస్టాండులో ఫ్లైఓవర్ కింద జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ అమెరికా లోని చీకాగో నగరంలో లో 1886 వ సంవత్సర%శీ%లో జరిగిన కార్మిక ఉద్యమంలో రోజుకు 8 గంటలు మాత్రమే పని వేళలు వుండాలి అని ఉద్యమం యొక్క ముఖ్య ఊద్దేశం తెలిపారు.ఆ ఉద్యమంలో లక్ష మంది కార్మికులు పాల్గొనడం జరిగిందని కార్మికులను అనిచివేసేందుకు జరిగిన ఈ కాల్పుల్లో వంద మందికి పైగా కార్మికులు మరణించడం జరిగింది అని,ఆ చనిపోయిన వంద మందికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1 వ తారీఖున మే డే జరుపుకోవడం జరుగుతుందని రంజిత్ గౌడ్ తెలిపారు.

# పెన్షన్లు పంపిణీ లో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిని ఎం.ఎం. నాయక్. ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం

రంపచోడవరం, మే 1: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గం మారేడుమిల్లి. రంపచోడవరం ఏజెన్సీ లోను వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ఒకటో తారీకు నే లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ సంబంధిత అధికారులనుఆదేశించారు.

గురువారం మారేడుమిల్లి మండలం మారేడుమిల్లి గ్రామంలో శ్యామల దివ్య జ్యోతి, మడకం శైలజ వికలాంగు పింఛన్లు పంపిణీలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతినెల ఒకటవ తారీఖున వివిధ రకాలైన సామాజిక పింఛన్లు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పంపిణీ చేయాలని ఆయన అన్నారు. పింఛన్ పంపిణీలో ఎవరైనా డబ్బులు అడుగు చున్నది లేనిది ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో ఎంతమంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నది అదేవిధంగా ఎన్ని పంచాయితీలు ఉన్నవి , ఎన్ని గ్రామాలు ఉన్నది ఆయన ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో వివిధ గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా వివిధ గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ఎంపీపీ సార్ల లలిత కుమారి, సర్పంచ్ కొండ జాకోబ్ ముఖ్య కార్యదర్శి వారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, ఎంపీడీ



వోలు శ్రీనివాస్ విశ్వనాథ్, చుండం శ్రీనివాసరావు దొర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, సర్పంచ్ కొండ జాకోబ్, తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధించుకుందాం

**దేశవ్యాప్తంగా మే 20వ తేదీ నుండి యూనియన్లు సమ్మెకు సిద్ధం**

**జీసీసీ హమాలిస్ యూనియన్ ప్రెసిడెంట్ ఎం. రాజబాబు**

**మే డే స్ఫూర్తితో కార్మికులు హక్కులు సాధించుకోవాలి**

అడ్డతీగల మే 1: అడపా లోవరాజు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచో డవరం నియోజకవర్గం మండల కేంద్రమైన అడ్డతీ గల జిసిసి గోడౌన్ వద్ద ఉదయం 9:30 నిమిషాలకు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పర్వదినాన ఎర్రజెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు ఎం రాజబాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే 139సంవత్సరాలు క్రితం మన పూర్వీకులు 8 గంటల పని దినం కావాలని పోరాటం జరిపిన రోజులు అని తెలియజేశారు ఈ రోజున ఎర్రజెండా ఏర్పడిందని అన్నారు. నేడు కార్మికులకు ఉన్న అన్ని హక్కులు పోరాడి సాధించుకున్నవే తప్ప ఎవరో దయ దక్షిణాలు వల్ల వచ్చినవి కాదని తెలియ జేశారు. జిసిసి హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని దీనిపై అధికారులు స్పందించి ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయించాలని. అలాగేనే దసరా వచ్చిందంటే మా కార్మికులకు మూడు జతల యూనిఫారం ఇచ్చే వారిని ఈరోజు కూడా ఇవ్వలేదని అలాగనే నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని అనేక సంవత్సరాల నుంచి కోరుతున్నప్పటికీ కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఇప్పటికైనా ఈ అంశంపై సరైన చర్యలు తీసుకుని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఉన్న 50 కోట్ల మంది అసంఘటతరంగా కార్మికులకు కనీస వేతనాలు తో పాటు ఇతర కార్మిక చట్టాలు అమలు చేయడంలో యజమానులు తీవ్రంగా వెనకంజు వేస్తూ కనీసం గ్రా డ్యూటీ సౌకర్యాన్ని కూడా అమలు జరపడం లేదని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ సెలవులు సామాజిక భద్రతతో కూడిన ఇన్సూరెన్స్ లు వంటి సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కార్మిక వర్గానికి రక్షణ కల్పించాలని పాలకులను డిమాండ్ చేశారు. అందువలన దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను



తిప్పుకొడుతూ దేశవ్యాప్తంగా మే 20వ తేదీన ఐక్యంగా అన్ని ట్రేడ్ యూనియన్లు సమ్మెకు సిద్ధమవుతున్నారని ఎం. రాజబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల జిసిసి హమాలీల జట్టు సభ్యులు %ఎష్ట్ర% రాజ, గంగరాజ, శివ,ఎం నరేష్ సోమరాజు, రవి,రమేష్, చిన్న, శేఖర్,సాయి, రాంబాబు,ప్రసాద్,ఇంద్ర,మాణిక్యం ,బన్నీ,పవన్, రాజేష్,వెంకటేష్,టీ.నరేష్,సువర్ణ,శ్రీను,ప్రశాంత్,ఆనంద్, మరియు అడ్డతీగల చిన్నజట్టు సంఘం పాల్గొన్నారు.

# ఊరు ఊరునా వాడ వాడలా ఎగిరిన ఎర్రజెండా




కూనవరం ( తేది.మే 1 )కార్మికుల దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఎర్ర జెండాలు ఎగిరాయి. కూనవరంమండల వ్యాప్తంగా 42 చోట్ల జెండా ఎగరేసి మేడే నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్మికులు, కర్శకులు,మండలంలోని పలు గ్రామాల్లో జెండాలు ఎగురవేయడంతో పండుగ వాతావరణం నెలకొంది.శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం శ్రామికులు పోరాటాలు చేపట్టారు.అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో ఎర్ర జెండాలు రెప రెప లాడాయి.స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట ముందుగా జెండాను మండల కార్యదర్శి బాబు బొర్రయ్య ఆవిష్కరించారు.సీఐటీయూ నాయకులు కొమరం పెంటయ్య, సీపీఎం నాయకులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక చట్టాలను కాపాడాలని అన్నారు. ప్రభుత్వ రంగ కార్మికులకు కనీస వేతనం 24000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని ఆశ వర్కర్లకు ఆదివారం సెలవు ఇవ్వాలని అన్నారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.రానున్న కాలంలో శ్రామికుల హక్కులను పోరాటాల ద్వారానే పరిస్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, గడ్డిపాటి షణ్ముకేశ్వరావు, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, నోముల సత్యనారాయణ, తెల్లం తమ్మయ్య,కొండా ఈశ్వర్లు,సుధారాణి, సర్పంచ్ బొగ్గరామారావు, ఎంపీటీసీ అమ్మాజీ,దేవి, మాడెం బాబు, ఆశ వర్కర్లు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తవలసలో సి.ఐ.టీ.యు. ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు




మే 1 కొత్తవలస ప్రతినిధి(గాడి ప్రసాద్): విజయనగరం జిల్లా, కొత్తవలస మండలంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో మే డే వేడుకలును ఘనంగా నిర్వహిం చారు.ముందుగా జెండా ఎగుర వేసి ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్ దారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు లో పనిచేసే కార్మికులుకి మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు పని దినాలు, వారి హక్కులు, కాపాడుకోవాలని తెలిపారు. కార్మికులకు పనికి తగిన పారితోషకం, సమానపనికి సమాన వేతనం, కల్పించాలని, కార్మికులకకు ఉద్యోగ భద్రత, కల్పించాలని, వేధింపులు, ఒత్తిడి లు తగ్గించాలని, కార్పొరేట్ లు నుండి విముక్తి పొందాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కొత్తవలస ఎన్. జి. ఓ ల తాలూకా ప్రెసిడెంట్ ప్రసాదరావు, జిల్లా యూనియన్ నాయకులు గొంప కృష్ణ మూర్తి, ఎల్. సత్యారావు, బి. శ్రీనివాస్, శేషుబాబు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కె. తులసి,అంగన్వాడీ వర్కర్స్, ఆటో యూనియన్ నాయకులు, హమాలీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ లో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు జనసేన నాయకులు ఎస్.ఎర్ని బాబు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

